


### బీసీలు రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలంటే

# సమగ్ర సర్వేకు సహకరించాలి

- నిరంజన్, బీసీ కమిషన్ చైర్మన్
- బహిరంగ విచారణ ప్రశాంతంగా జరిగినందుకు కలెక్టర్ ను అభినందించిన బిసి కమిషన్ చైర్మన్
- వచ్చే నెల ఆరు నుండి చేపట్టనున్న కుల గణన కు ప్రతి ఒక్కరు సహకరించాలి
- వచ్చే నెల 13 వరకు రాష్ట్రంలోని అన్ని ఉమ్మడి జిల్లాలో బీసీ కమిషన్ బహిరంగ విచారణలు
- బిసి కులాల పేరుతో అవమానిస్తే బీసీ అట్రాసిటీ యాక్ట్ తీసుకోరావడానికి ప్రభుత్వానికి నివేదిక





**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** మెదక్ ఉమ్మడి జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో బుధవారం జరిగిన బిసి కమిషన్ బహిరంగ విచారణ ప్రశాంత వాతావరణం లో జరిగింది. బహిరంగ విచారణ ప్రశాంత వాతావరణంలో జరిగినందుకు కమిషన్ చైర్మన్ నిరంజన్ జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతిని అభినందించారు. బీసీలు రాజకీయ ఆర్థికంగా ఎదగాలంటే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర సర్వే కు సహకరించాలని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ అన్నారు. బుధవారం సంగారెడ్డి కలెక్టరేట్ లో జరిగిన మెదక్ ఉమ్మడి జిల్లా బీసీ కమిషన్ బహిరంగ విచారణ బీసీ కమిషన్ సభ్యులతో కలిసి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సామాజిక,విద్య, ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ, కుల అంశాలపై వచ్చే నెల 6 నుండి జరిగే ఇంటింటి సర్వే యజ్ఞం లా నిర్వహించాలి. వచ్చేనెల 13 వరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కమిషన్ విచారణ జరుగుతుంది అన్నారు. వెనుకబడిన తరగతుల కమిషన్ విచారణకు అన్ని జిల్లాలు కలెక్టర్లు తప్పనిసరిగా హాజరు కావాలి అన్నారు. ఈరోజు జరిగిన విచారణకు 96 దరఖాస్తులు అందినట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. ఇంటింటి సర్వే కి అందరూ సహకరించాలని అన్నారు . కలెక్టర్లకు పని ఒత్తిడి ఎక్కువ గా వున్నా కమిషన్ విచారణ లో ప్రజల నుండి కుల సంఘాల నుండి వచ్చిన సమస్యలను జిల్లా కలెక్టర్ సావధానంగా విన్నారని వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ కలెక్టర్ ను అభినందించారు . ఇంటింటి సర్వే చిత్తశుద్ధితో నిర్వహించాలన్నారు. ఎమ్యూనేటర్లు చేసే ఇంటింటి సర్వే ను జిల్లా కలెక్టర్లు ఆకస్మిక తనిఖీలు చేయాలి అని సూచించారు. ఇంటింటికి ఎమ్యూనేటర్లు వచ్చినపుడు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు రాజకీయపరంగా ఆర్థిక పరంగా సామాజిక పరంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందాలంటే అందరూ సమగ్ర సర్వేలో ఉన్న కులం, విధ్యా అర్హతలన్నీ తెలపాలన్నారు. ఇంటింటి సర్వే కి బీసీ కుల సంఘాలు ఉత్సాహంగా పాల్గొనాలని అన్నారు. సమాజంలో ఉన్న బీసీ లెక్క తేలితే రాబోయే రోజులు అన్ని మంచి రోజులే అని చైర్మన్ అన్నారు. అన్ని బీసీ కుల సంఘాలు అందరూ ఐక్యంగా ఉండాలన్నారు . వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ నిరంజన్ మాట్లాడుతూ రాష్ట్రం లో ఉమ్మడి జిల్లా లలో జరిగే బి సి కులాల బహిరంగ విచారణకు జిల్లా కలెక్టర్లు తప్పనిసరిగా హాజరు కావాలి అన్నారు. చాలా సమస్యలు తమ దృష్టికి వచ్చాయని తెలిపారు . తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్లను జనాభా దామాషా పై వచ్చేనెల 13 వరకు జరుగుతుంది అన్నారు. కొన్ని బి సి కులాల వారి పేర్లతో అవమానిస్తున్నారని, పేర్లను మార్పు చేసే విధంగా ప్రభుత్వానికి నివేదిక సమర్పింస్తామని తెలిపారు. బీసీ కులాలను కులాల పేరుతో అవమానిస్తే బీసీ అట్రాసిటీ ఆక్ట్ తీసుకు వచ్చేలా ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామమని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ తెలిపారు . ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, ఏం. నగేష్, మహ్మద్ హామీద్, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి జగదీష్, సంబంధిత జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు, కులసంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేసి తప్పించుకుని తిరుగుతున్న నిందితుడు పట్టివేత 4



నవభూమి
తెలంగాణ
అనుబంధం
31 అక్టోబర్,2024 గురువారం పేజీలు:8
www.epaper.navabhoomi.in


### సమగ్రాభివృద్ధే లక్ష్యంగా

# ఇంటింటి సర్వే

- నవంబరు 5 నుంచి ఇంటింటికీ ఎన్యుమరేటర్లు
- జిరాక్స్ కాపీలు ఇవ్వాల్సిన అవసరం లేదు
- శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, అక్టోబర్ 30:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించ తలపెట్టిన సమగ్ర సర్వేను పకడ్బందీగా చేపట్టాలని శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఆర్.ఉపేందర్ రెడ్డి ఆదేశించారు. జోనల్ మీటింగ్ హాలులో బుధవారం ఎన్యుమరేటర్లతో జడ్సీ సమావేశం నిర్వహించారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల గణనపై క్షేత్రస్థాయిలో నవంబరు 5 నుండి 20 తేదీ వరకు సర్వే కొనసాగుతుందని తెలిపారు. సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ఈ సర్వేను నిర్వహిస్తున్నదని ఇంటింటికి వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించి వివరాలను అందచేయాలని కోరారు. నవంబరు 5-20వ తేదీ వరకు జోన్ వ్యాప్తంగా 1,73,066 నివాసాలలో సమగ్ర సర్వే నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా జోనల్ కమీషనర్ మాట్లాడుతూ జోన్ పరిధిలోని నాలుగు సర్కిళ్లలో మొత్తం 2211 ఎన్యుమరేటర్లు ఈ సర్వేను చేపట్టి ప్రతి ఇంటి నుంచి పలు వివరాలను సేకరిస్తారన్నారు. ఇందుకు గాను నవంబర్ 1 నుంచి 4వ తేదీ వరకు ఎన్యుమరేటర్లకు సమగ్ర శిక్షణను అందించి 5వ తేదీ నుంచి తాము అందించిన ఫార్మాట్ ద్వారా ఇంటి వద్ద వివరాల నమోదు చేపట్టాలని జడ్సీ సూచించారు. ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఓటరు కార్డు సహా ఇతర పత్రాలను ప్రజలు సిద్ధంగా ఉంచుకోవాలని, ఎన్యుమరేటర్లకు సమాచారం మాత్రమే ఇవ్వాలని, ఎటువంటి జిరాక్సు కాపీలు ఇవ్వాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ఒక్కో ఎన్యుమరేటరు 150 ఇండ్ల నుంచి వివరాలను సేకరించాలని, ప్రతి 10 మంది ఎన్యుమరేటర్లకు ఒక పర్యవేక్షకుడు ఉంటారని, వారి క్షేత్రస్థాయి వివరాల సేకరణ ప్రక్రియను పకడ్బందీగా పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి ఇంటిపైనా సర్వే స్టిక్కర్‌ను అతికించాలని, సర్వే పూర్తయిన అనంతరం 25వ తేదీలోగా సేకరించిన వివరాలను ఆన్‌లైన్ చేసే ప్రక్రియను నిర్వహించాలన్నారు. తప్పులు లేకుండా సర్వేను పూర్తి చేసి సమగ్రమైన వివరాలను సేకరించాలని జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో శేరిలింగంపల్లి సర్కిల్ డిప్యూటీ కమీషనర్ పి.ముకుంద్ రెడ్డి, ఇతర అధికారులు, సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.




# క్యాట్ ఫలితాలలో శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థుల ప్రతిభ




**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :** ఇటీవల దేశవ్యాప్తంగా జరిగిన క్యాట్ నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్ ఒలంపియాడ్ పరీక్షలో షాద్నగర్ లోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను చాటారు. మొదటి లెవల్ పరీక్షలో మొత్తం 329 మంది విద్యార్థులు పాల్గొనగా 108 మంది విద్యార్థులు విజేతలుగా నిలిచి రెండో లెవెల్ కి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఆనంద్ తెలిపారు. ప్రతిభ చాటిన విద్యార్థులకి ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఆనంద్ మాట్లాడుతూ మారుతున్న సాంకేతిక విద్యా విధానాలను అనుగుణంగా క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్పించడంలో శ్రీ చైతన్య ఎప్పుడు ముందుంటుందని చెప్పారు. ఇలాంటి పోటీలు విద్యార్థుల మేధో వికాసానికి ఎంతగానో సహకరిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లంపాటి శ్రీవిద్య, ఏజీఎం భాస్కర్ రెడ్డి , డీన్ వీర కృష్ణ, సి బ్యాచ్ ఇంచార్జ్ సైదులు, ఒలంపియాడి ఇంచార్జ్ సాయి కిరణ్, మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధితో ఎదగాలి ఆదర్శంగా నిలువాలి

## షాద్‌నగర్‌లో దుర్గా భవాని వాటర్ సర్వీసింగ్ వర్క్ షాప్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :** స్వయం ఉపాధిలో రానిస్తూ తోటి వారికి ఆదర్శంగా నిలవాలని, ఆర్థికంగా ఎదగాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. బుధవారం షాద్ నగర్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన పాండు వాటర్ సర్వీసింగ్ వర్క్ షాప్ ను ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. నేటి పోటీ ప్రపంచంలో వ్యాపార రంగంలో రానించాలంటే నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ, వినియోదారులకు నాణ్యమైన సేవలు అందించాలని అభిప్రాయపడ్డారు. నేటితరం యువకులు ఉపాధి అవకాశాలపై ప్రత్యేక దృష్టి సాధించి, తమ నైపుణ్యంతో ఆర్థిక వనరులను సృష్టించుకోవాలని సూచించారు. పాండు వాటర్ సర్వీసింగ్ సేవలు అన్ని ప్రాంతాలకు విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్ ఎం.ఎస్ నటరాజన్, కౌన్సిలర్లు బచ్చలి నరసింహా, ప్రతాప్ రెడ్డి, నాయకులు పిల్లి శేఖర్, ఎండి ఎజాజ్, గుండు అశోక్, శివ, రాజశేఖర్, పవన్ సింగ్, మహామూద్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన పందిళ్ళపల్లి విద్యార్థిని దీక్షిత

**చింతకాని, నవభూమి, అక్టోబర్ 30:** మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన విద్యార్థిని స్కూల్ గేమ్స్ బాలికల కబాడీ విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. పందిళ్ళపల్లి ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న కేతవరపు దీక్షిత కొత్తగూడెంలో జరిగిన జిల్లా స్థాయికి స్కూల్ గేమ్స్ లో ఉత్తమ ప్రతిభను

# నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు: నయీమ్ ఖురేషి

**కొత్తగూడెం అక్టోబర్ 30 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర మైనారిటీ నాయకులు ఉర్దూ ఘర్ చైర్మన్ నయీమ్ ఖురేషి నియోజకవర్గ ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# శక్తివంతమైన భారత నిర్మాణమే మోడీ లక్ష్యం

- వికసిత్ భారత్‌లో యువత పాత్ర చాలా కీలకమైనది
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సభ్యత్వ నమోదు జిల్లా ఇంచార్జి నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఈ రోజు ఉదయం పాల్వంచలోని టీ షాప్ లు, హోటల్స్,కిరాణ షాప్ లు మరియు విద్యుత్ కళాభారతి గ్రౌండ్ నందు వాకర్స్ %ద% క్రీడాకారుల వద్దకు వెళ్లి బీజేపీ సభ్యత్వ నమోదు జిల్లా ఇంచార్చ్ శ్రీ వర్ధన్ రెడ్డి సభ్యత్వ నమోదు చేయించారు. వారితో పాటు సహ ఇంచార్చ్ రాజేష్, సభ్యత్వ నమోదు జిల్లా కన్వీనర్ పొనిశెట్టి వెంకటేశ్వర్లు,మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్లపల్లి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు రాపాక రమేష్, వేణు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. ఖేలో ఇండియా లో భాగంగా యువతను ఆరోగ్యావంతంగా తయారు చేయడమే మోడీ లక్ష్యమని అన్నారు. అదేవిదంగా శక్తి వంతమైన భారత నిర్మాణం కోసం మోడీ గారు కృషి చేస్తున్నారని, 2047 వరకు అభివృద్ధి చెందిన భారత్ లో యువత పాత్ర ఎంతో కీలకమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓట్ల రాజకీయం కోసం అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు అనేక రకాల హామీలు ఇచ్చి,మొండి చేయి చూయించిందని, భవిష్యత్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ని ప్రజలు నమ్మరని అన్నారు. అదేవిదంగా బీఆర్ఎస్ పార్టీ కి తెలంగాణా లో స్థానం లేదని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటబోతుందని అన్నారు. మోడీ ప్రభుత్వం గత పదేళ్లుగా అణగారిన వర్గాల అభివృద్ధి కోసం,దేశ అభివృద్ధియే లక్ష్యం గా పని చేస్తుందని అన్నారు. 2047 వరకు అభివృద్ధి చెందిన భారత్ కోసం మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందని,వికసిత్ భారత్ నిర్మాణం బీజేపీ తోనే సాధ్యమని అన్నారు. ఇందుకోసం అందరూ బీజేపీ లో మెంబర్లుగా చేరి,వికసిత్ భారత్ నిర్మాణంలో భాగస్వాములు అవ్వండని అన్నారు.

# పేదోళ్ల ఇండ్లను కూలగొట్టి పెద్దోళ్ళ ఇండ్లను కాపాడుతారా

- ఇదేనా హైడ్రా పనితీరు..?
- మూడవత్ రాంబల్ నాయక్ రాష్ట్ర అధ్యక్షులు లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ డిమాండ్




**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :** హైదరాబాదులో హైడ్రా పేరుమీద నిరుపేద ఎస్సీ, ఎస్టీ , బీసీ వాళ్ళ ఇండ్లను కులగొట్టి బడా కంపెనీలకు సంబంధించిన కన్స్ట్రక్షన్లాను కాపాడుతున్నారు? ఇది ఎక్కడి న్యాయం? పేదవాళ్లు అంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి చిన్న చూప? కోమటికుంట చెరువులో బహుళ అంతస్తుల నిర్మాణం చేపట్టిన వాసవి అర్బన్ బహుళ అంతస్తుల నిర్మాణం చేపట్టింది, రెండు నెలల కిందనే ఎఫ్ టి ఎల్ పరిధిలో ఉంది అని ఇరిగేషన్ శాఖ అధికారులు తేల్చి చెప్పారు, కానీ గడువు దాటి నెల రోజులు గడుస్తున్న కూడా అన్ని శాఖలను కలుపుకొని హైడ్రా అధికారులు వాసవి గ్రూపుకు సంబంధించిన బౌల అంతస్తుల కన్స్ట్రక్షన్ ను కుల్చకపోవడం వెనుక దాగివున్న మర్మమేమిటో స్పష్టంగా అర్థమవుతున్నది, ఒక్క మాట కూడా చెప్పకుండా ఒక్క నోటీసు కూడా ఇవ్వకుండా ఒకేసారి బుల్డోధర్లతో పేదవాళ్ల ఇంటిపైన దాడి చేసి, ఒక దేశం ఇంకో దేశం పైన బాంబులతో దాడి చేసినట్టు దాడి చేసి మా పేదల ఇళ్లను కూల్చివేస్తారు, కానీ అధికారులు స్పష్టంగా ఒక పెద్ద కంపెనీకి సంబంధించిన వాసవి అర్బన్ కన్ సెక్షన్ సంబంధించిన ప్రాపర్టీ స్ బహుళ అంతస్తుల బిల్డింగ్ లను కూల్చక పోవడం పై అనుమానం వ్యక్తం చేస్తున్న ఒక దిక్కు పేద ప్రజలను రోడ్లపాలు చేసి, మరోపక్క వాసవి కన్స్ట్రక్షన్ లాంటి చాలా కంపెనీలు ఎఫ్ టి ఎల్, బంపర్ జోన్ పరిధిలో ఉన్నాయి వాటి అన్నిటిని త్వరలో వెలికి తీసి ప్రభుత్వానికి, హైడ్రాకు సమర్పిస్తామని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది వెంటనే ఈలాంటి ఎఫ్ టి ఎల్, బంపర్ జోన్ లో ఉన్న బడా కంపెనీలకు సంబంధించిన అంతస్తుల బిల్డింగ్లను కూల్చాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మూడవత్ రాంబల్ నాయక్ డిమాండ్ చేస్తున్నారు లేనియెడల లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని తెలియజేస్తున్నాం.

# పదోన్నతిపై బదిలీ అయిన పిఆర్ ఇంజనీర్లను ఘనంగా సన్మానించిన ప్రజా ప్రతినిధులు, అధికారులు

**కల్వకుర్తి, అక్టోబర్ 30,(నవభూమి న్యూస్ కల్వకుర్తి ప్రతినిధి):-** కల్వకుర్తి పట్టణంలో పదోన్నతి పై బదిలీ అయిన ఇంజనీర్లను ఘనంగా సన్మానించారు. కల్వకుర్తి పట్టణంలోని ప్రజా ప్రతినిధులు బదిలీపై వెళ్తున్న పంచాయత్ రాజ్ జిల్లా ఇంజనీర్ దుర్గాప్రసాద్,కల్వకుర్తి పట్టణంలో వివిధ మండలాలకు ఏ ఈ,డి ఈ పనిచేసి పదోన్నతిపై బదిలీ అయిన సందర్భంగా డిఈ దుర్గాప్రసాద్ కల్వకుర్తి ప్రాంతంలో ఆయన చేసిన సేవలను కొనిఆడారు.అలాగే బదిలీపై వెళ్తున్న ఇంజనీర్లను కూడా సన్మానించారు.ఈ సందర్భంగా డి ఈ మాట్లాడుతూ,ఈ కల్వకుర్తి ప్రాంతంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు నాకు సపోర్ట్ చేశారు.ఎలక్షన్ ఉన్నంతవరకే ఇక్కడ రాజకీయం చేస్తారు.ఎలక్షన్ అయిపోయిన తర్వాత అందరు కలిసి పోతారు.అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఒకే స్టేజి పైన కూర్చుని అభివృద్ధి గురించి మాట్లాడడం నాకు చాలా నచ్చిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కమిషన్ సభ్యులు కె వి ఎన్ రెడ్డి,రాష్ట్ర పొల్యూషన్ బోర్డు సభ్యులు బాలాజీ సింగ్,మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, కాయితి విజయ్ కుమార్ రెడ్డి,వెల్దండ



మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి,బిజెపి నేత బండెల రామచంద్రారెడ్డి,మాజీ సర్పంచ్లు జిల్లెల్ల రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ నాయక్,లక్ష్మీ కాంత్ రెడ్డి,జూపల్లి రాములు,ఎంపీటీసీలు, పంచాయతీ రాజ్ కార్యాలయ అధికారులు, ఎంపీడీవో వెంకట రాములు,ఇంజనీరింగ్ అధికారులు పంచాయతీ,కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాసం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు

**ఎర్రుపాలెం, నవభూమి, అక్టోబర్ 30 :** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధి చెందిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా నెల రోజులు ప్రత్యేక పూజలు, దీపోత్సవం నిర్వహించ నున్నట్లు బుధవారం ఈవో కొత్తూరు జగన్మోహన్రావు, ధర్మకర్త ఉప్పల శ్రీరామ చంద్రమూర్తి తెలిపారు.ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ మాట్లాడుతూ నవంబర్ రెండో తేదీ నుండి డిసెంబర్ ఒకటో తేదీ వరకు దేవాదాయ శాఖ మంత్రి,దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాలతో ఆలయంలో కార్తీక మాస ప్రత్యేక పూజలు, దీపోత్సవం నిర్వహిస్తు న్నట్లు భక్తులు ఈ కార్య క్రమంలో వేలాదిగా పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందాలన్నారు.

# స్వయం ఉపాధితో ఆర్థిక అభివృద్ధి

**దుర్గా భవాని వాషింగ్ సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న బీఆర్ఎస్ యువనేత వై. రవీందర్ యాదవ్**



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** నేటి వ్యాపార పోటీ ప్రపంచంలో స్వయం ఉపాధి ద్వారానే ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయని బీఆర్ఎస్ యువనేత, కేశంపేట మాజీ ఎంపీపీ వై. రవీందర్ యాదవ్ అన్నారు. షాద్ నగర్ పట్టణం హైదరాబాద్ రోడ్డులో పాండు నూతనంగా ఏర్పాటు చేసిన దుర్గా భవాని వాషింగ్ సర్వీసింగ్ సెంటర్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొని సర్వీసింగ్ సెంటర్ యజమాని పాండుఆర్థికంగా ఎదగాలని ఆశీర్వదించారు. వాషింగ్ సర్వీసింగ్ ద్వారా వినియోదారులకు నాణ్యమైన సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, బీఆర్ఎస్ నాయకులు ఒగ్గు కిషోర్, పిల్లి శేఖర్, అడ్డు, గుండు ఆశోక్, స్థానిక నాయకులు,యువకులు పాల్గొన్నారు.

# సంస్కృతి - సంప్రదాయాలను కాపాడాలి

**ధోతి కట్టుకొని సంప్రదాయ నృత్యం చేసిన ఎమ్మెల్యే**

**ఉట్నూర్, నవభూమి:-** సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. బుధవారం ఉట్నూర్ మండలంలోని బిర్సాయిపేట్-మోతిరాంగూడా, దుర్గాపూర్, యేందా- రాముగూడ, సాలెగూడ, గొట్టి, నర్సపూర్-(బి),పెందూర్ గూడా తదితర గ్రామాల్లో దండారి ఉత్సవాలలో పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఎత్మాసూర్ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం సంప్రదాయ ధోతి కట్టుకొని గుస్సాడీలతో కలసి చచ్చోయ్ కోలాటం ఆడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.తరాలుగా వస్తున్న సంస్కృతి సంప్రదాయాలను మరువద్దని అన్నారు.యువత కొత్త సంస్కృతులను అవలంబించకూడదని సూచించారు.దండారి ఉత్సవాల్లో డీజే లను పెట్టొద్దని పేర్కొన్నారు.ఆదివాసుల సంస్కృతి-సంప్రదాయాలు,ఆచార వ్యవహారాలు,కట్టుబాట్లు ఇతరులకు భిన్నంగా ఉంటాయని తెలిపారు.ప్రతి ఒక్క ఆదివాసి బిడ్డ తమ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని అన్నారు.ఆదివాసీలకు దండారి ఓక గొప్ప పండుగ అని,ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ దండారి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం దండారి ఉత్సవాల నిర్వహణకు ప్రతి దండారికి 15 వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సబ్బండ వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తూ వస్తున్నామని తెలిపారు.ఎ సమస్యలున్న తన దృష్టికి తీసుకొస్తే,ఆ సమస్యల పరిష్కారం కోసం తనవంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సందర్భంగా దుర్గాపూర్ దండారికి 15 వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే గ్రామస్తులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ పటేళ్ళు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు ఖాతా నుండి 50 వేలు స్వాహా



సుంచు కుమార్

**కౌడిపల్లి (నవభూమి):-** మండల పరిధిలోని ముట్రాజ్ పల్లి గ్రామానికి చెందిన సుంచు కుమార్ 50 వేల రూపాయలు ఎస్బిఐ బ్యాంకు నుండి కట్టయ్యాయని కౌడిపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడానికి వచ్చారు వారిచ్చిన సమాచారం మేరకు వాట్సాప్ గ్రూపులో యోనో యాప్ లింకు రావడంతో లింకు నొక్కానని దాంతో నా అకౌంట్ నుండి 50 వేల రూపాయలు కట్ అయ్యాయని వారు తెలిపారు వెంటనే పోలీసులు 1930 కి కాల్ చేసి కంప్లైంట్ చేయాలని చెప్పగా ఖాతాదారుడు వెంటనే కంప్లైంట్ చేశారు అనంతరం పోలీసులకు ఖాతాదారుడు ఫిర్యాదు చేశాడు

# ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా చేపట్టాలి

■ **ఆర్డీఓమహిపాల్, మండల ప్రత్యేక అధికారి, జిల్లా విద్యాధికారి రాధా కిషన్**






**నర్సాపూర్ నవభూమి:** కొల్చారంమండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ఆర్థిక సర్వే ఎన్యూమరేటర్లశిక్షణ కార్యక్రమాన్ని ఆర్డిఓ మహిపాల్ మండల ప్రత్యేక అధికారి జిల్లా విద్యాధికారి రాధా కిషన్ పరిశీలించారు.సర్వే కార్యక్రమంపై ఎన్యూమరేటర్లు సూపర్‌వైజర్లకు ఆదేశాలు జారీ చేశారు .ఈ సందర్భంగా ఆర్డీవో మహిపాల్ మండల ప్రత్యేక అధికారి, జిల్లా విద్యాధికారి రాధా కిషన్ మాట్లాడుతూ జిల్లాలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. సర్వే పారదర్శకంగా ఉండాలని, సర్వే విషయాలను గోప్యంగా ఉంచాలని, ఎలాంటి తప్పులు లేకుండా సర్వే పక్కగా చేయాలని, ఏ ఒక్క విషయం తప్పిపోకుండా అన్ని వివరాలు సేకరించాలని సర్వే నిర్వహించే ఒకఎన్యూమరేటర్ కు,150 నుండి 175 కుటుంబాలను సర్వే చేయవలసి ఉంటుందని అన్నారు. రెండు మూడు గ్రామాలకు కలిపి ఒక సూపర్వైజర్ ఉంటారని ఇంటి నెంబరు ఆధారంగా సర్వే ఉంటుందని, ఎన్యూమరేటర్లు బాధ్యతయుతంగా ప్రతి ఇంటికి వెళ్లి సమగ్ర సమాచారాన్ని నింపాల్సి ఉంటుందని అన్నారు. ఆధార్ కార్డు ప్రకారం కచ్చితంగా వివరాలు నమోదు చేయాలన్నారు. సమగ్ర సర్వే ద్వారాప్రభుత్వ పథకాలు చిట్టచివరి పేదవారికి చేరేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు.నవంబర్ 3 నుండి 6వ తేదీ వరకు గృహాల లిస్టింగ్ చేసుకొని నవంబర్ 6వ తేదీ నుండి సర్వే ప్రారంభించాలని అన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ గఫర్ మియా ఎంపీడీవో కృష్ణవేణి, ఏపీవో మహిపాల్ రెడ్డి ఎన్యూమరేటర్ల, సిబ్బంది పాల్గొన్నారు

# తెలంగాణ ఫుడ్ కమిషన్ సమావేశం

■ **తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి హాజరు**

■ **హాజరైన 33 జిల్లాల ఫిర్యాదుల పరిష్కార అధికారులు**




**హైదరాబాద్,అక్టోబర్ 30,(నవభూమి న్యూస్ ప్రతినిధి):-** హైదరాబాద్‌లోని అమీర్‌పేట్ స్వర్ణజయంతి కమర్షియల్ కాంప్లెక్స్ ఫ్లోర్‌లో తెలంగాణ ఫుడ్ కమీషన్ సమావేశం ఏర్పాటు చేసింది,ఇందులో 33 జిల్లాల జిల్లా ఫిర్యాదుల పరిష్కార అధికారులు హాజరయ్యారు.

ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఇతర కమిషన్ సభ్యులు వి.ఆనంద్,కె.గోవర్ధన్ రెడ్డి,ఎం. భారతి, ఆర్.శారద,బి.జ్యోతి సభ్యుల కార్యదర్శి ఎం.నరేందర్ రావు తో పాటు నోడల్ అధికారులు,పౌరసరఫరాలశాఖ,విద్యాశాఖ,ఎంహెచ్ అండ్ ఎఫ్‌డబ్ల్యూ డిపార్ట్‌మెంట్, డబ్ల్యుడిసిడబ్ల్యు డిపార్ట్‌మెంట్‌లు పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సమావేశంలో మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల సందర్శన, ఆహార కమిటీల ఏర్పాటు,న్యాయమైన ధరల దుకాణాల పర్యవేక్షణ,ఫోన్ నంబర్లతో కూడిన బోర్డుల ప్రదర్శన,ఫిర్యాదు బాక్సులను ఉంచడం,హెచ్‌బి స్థాయి పర్యవేక్షణపై దృష్టి సారించాలని చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డితెలిపారు.



విజిలెన్స్ కమిటీల ఏర్పాటు చేయాలని,ఫుడ్ సేఫ్టీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని పట్టుబట్టారు. గర్భిణులు, బాలింతలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో సౌకర్యాలు అందుబాటులో లేకపోవడంతో ఇంటికీ ఆహారం తీసుకెళుతూ పథకం లక్ష్యం పక్కదారి పడుతోందని ఆయన ఎత్తిచూపారు .అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, రెసిడెన్షియల్ హాస్టళ్లు మరియు సరసమైన ధరల దుకాణాలలో సంబంధిత అధికారుల ఫోన్ నంబర్‌ల ప్రదర్శన చేయాలన్నారు. సమావేశానికి హాజరైన జిల్లా ఫిర్యాదుల పరిష్కార అధికారులు కూడా జాతీయ ఆహార భద్రతా చట్టం-2013ని పూర్తి లేఖ మరియు స్ఫూర్తితో అమలు చేస్తామని కమిషన్‌కు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాలలు, రెసిడెన్షియల్ హాస్టళ్లు,సాంఘిక సంక్షేమ హాస్టళ్లు,గిరిజన సంక్షేమ హాస్టళు ,,కేజీబీవీలకు చెందిన పిల్లలకు సరఫరా చేస్తున్న మధ్యాహ్న భోజనం, పీడీఎస్ (ప్రజా పంపిణీ వ్యవస్థ) కింద లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలు,విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను జిల్లా అధికారులతో చర్చించారు. ఫిర్యాదుల పరిష్కార అధికారులు డిజిఆర్‌ఓ డి ఆర్ డి ఓ లు ఎదుర్కొంటున్న సమస్యల గురించి కూడా విస్తృతంగా చర్చించారు.

# పేద ప్రజల ఇంటి నిర్మాణాల కోసం ఉప్పల ట్రస్ట్ చేయూత

**కల్వకుర్తి నవభూమిప్రతినిధి):-** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లిమండల గట్టిపలపల్లి గ్రామానికి చెందిన దుబ్బా చంద్రయ్య కుఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇండ్ల స్లాబ్ కు సిమెంట్ నిర్మాణంలో భాగంగా సిమెంట్ ఇవ్వడం జరిగింది.బుధవారం నిరుపేద కుటుంబాలకు ఇంటి నిర్మాణం కోసం మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మాజీ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ట్రస్టు ద్వారా స్సిమెంట్,ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్న కుటుంబసభ్యులు ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలోమాజీ మండల్ కో ఆప్షన్ నెంబర్ ఇమ్రాన్,మాజీవార్డ్ నెంబర్ ఎదుల మహేష్, ముకురాల అశోక్ గౌడ్,రహమత్, దుబ్బా శివ, రాజు తదితరులు పాల్గొన్నారు



# కలెక్టర్ నారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన

### ఏఐటీయుసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పర్వతాలు

### జి. రాధిక, ఆశ్రీత ఎన్జీవో, సోషల్ వర్కర్



**రంగారెడ్డి,అక్టోబర్ 30,(నవభూమిన్యూస్ ప్రతినిధి):-** రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ని,ఏఐటీయుసి, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పర్వతాలు మరియు జి. రాధిక, ఆశ్రీత ఎన్జీవో కమిటీకి చెందిన సామాజిక సేవకురాలు, బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో, రాధిక, కలెక్టర్‌కు బోకే అందించి, కొత్త పదవీ బాధ్యతలకు శుభాకాంక్షలు తెలియజేశారు. దీపావళి పండుగ సందర్భంగా ఆమె ప్రత్యేక శుభాకాంక్షలు కూడా అందించారు మరియు తమ సంస్థ తరపున సంపూర్ణ మద్దతు అందించనున్నట్టు చెప్పారు.ఈ సందర్భంలో,రిపోర్టర్ రాజమోని రవీందర్ గౌడ్ కూడా కలెక్టర్ను మర్యాదపూర్వకంగా కలుసుకొని దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ నారాయణరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ,బాల్య వివాహాలు బాల కార్మికుల నిర్మూలనపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, ఆశ్రీత ఎన్జీవోతో కలిసి మరింత కృషి చేయనున్నట్టు తెలిపారు

# కడ్తాల్ తాసిల్దార్‌ను సన్మానించిన మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్



**కల్వకుర్తి, నవభూమి ప్రతినిధి:-** కడ్తాల్ మండల తహసిల్దార్ ముంతాజ్ ను కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ శాలువా కప్పి సన్మానించారు.తెలంగాణ ప్రభుత్వ హయాంలో కడ్తాల్ మండల కేంద్రంలో పూర్తైన నూతన భవనంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ఎమ్మార్వో ను ముంతాజ్ ను శాలువా కప్పి సన్మానించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ,కడ్తాల్ మండల కేంద్రానికి నూతన తాసిల్దార్ కార్యాలయం కోసం తాను ఎంతగానో శ్రమించి అప్పటి మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఎమ్మెల్యే జయపాల్ యాదవ్ సహకారంతో నిర్మాణ పనులు చేపట్టామని తెలిపారు.మొత్తానికి కడ్తాల్ మండల కేంద్రంలో నూతన ఎమ్మార్వో ఆఫీస్ ప్రారంభమైనందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లాలికోట భారతమ్మ నరసింహ గౌడ్ పాండు భిక్య తదితరులున్నారు.

## నవంబర్ 6 నుండి సమగ్ర కుటుంబ సర్వే ఎమ్మార్వో

### రవికుమార్, సమగ్ర కుటుంబ సర్వేపై శిక్షణ

**ఇల్లెందు టౌన్ అక్టోబర్ 30 నవభూమి ప్రతినిధి:** నవంబర్ 6 నుండి ఇల్లందు మున్సిపాలిటీ, ఇల్లందు మండల పరిధిలో అన్ని ప్రాంతాలలో సమగ్ర కుటుంబ సర్వే మొదలవుతుందని ఇల్లందు ఎమ్మార్వో రవికుమార్ అన్నారు. బుధవారం స్థానిక సివిఆర్ క్లబ్లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కి సంబందించిన శిక్షణ ఇవ్వటం జరిగింది. ఇందులో మున్సిపాలిటీ నుండి 81 మంది, రూరల్ నుండి 139 మంది ఎన్యూమరేటర్లు, అలాగే 22మంది సూపర్ వైజర్లకు శిక్షణ ఇవ్వటం జరిగింది.

# ఎరువుల కేంద్రాన్ని (సబ్ సెంటర్) ప్రారంభించిన ఎమ్మెల్యే

- కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణి
- పార్టీని బలోపేతం చేసే బాధ్యత మీరు తీసుకోండి అభివృద్ధి చేసే బాధ్యత నేను తీసుకుంటా
- రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలి
- కష్టపడ్డా ప్రతి కార్యకర్తకు మంచి గుర్తింపు ఉంటుంది ఎవరు అధైర్య పడొద్దు
- కాంగ్రెస్ ప్రభుత్వం అమలుపరిచే పథకాలన్నీ ప్రతి ప్రతి ఇంటికి చేరేలా పనిచేయాలి
- ఇల్లందు శాసనసభ సభ్యులు కోరం కనకయ్య

**బయ్యారం-నవభూమి:** బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో బయ్యారం పిఎసిఎస్ సహకారంతో గంధంపల్లి-కొత్తపేట గ్రామంలో పిఎసిఎస్ (సబ్ సెంటర్)ఎరువుల కొనుగోలు కేంద్రాన్ని బుధవారం స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బిజ్జ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. అనంతరం స్టానిక ఎంపీడీఓ కార్యాలయంలో 19 కల్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.అలాగే గంధం పల్లిలో నూతనంగా ఎన్నికైన గౌడ సంఘా అధ్యక్షులు చింతనూరు భాస్కర్, ఉపాధ్యక్షులు బుర్ర దుర్గ రావులను భూక్య ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో గౌడ కుల పెద్దల సమక్షంలో స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య ఘనంగా సన్మానించారు. మరియు బయ్యారం గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో మరణించిన ముల్పూరి సత్యనారాయణ (చంటి), మరికంటి శేఖర్ గారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మండల కేంద్రంలో స్థానిక శ్రీ కోదండ రామస్వామి ఫంక్షన్ హాల్లో మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య హాజరై మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలని దిశ నిర్దేశం చేశారు. కష్టపడ్డా ప్రతి కార్యకర్తకు రానున్న రోజుల్లో మంచి గుర్తింపు ఉంటుందని ఎవరు అధైర్య పడొద్దని, కాంగ్రెస్ పార్టీ అమలుపరిచే పథకాలన్నీ ప్రతి ఇంటికి చేరే విధంగా ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేయాలని, పార్టీని కష్టపడి బలోపేతం చేసే బాధ్యత మీరు తీసుకోండి అభివృద్ధి చేసే బాధ్యత నేను తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు తిరుమల ప్రభాకర్ రెడ్డి, వేల్పుల శ్రీనివాస్, చాగర్లమూడి భాస్కర్, జిల్లా పార్టీ కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్,కిషన్ నాయక్, నాయిని శ్రీనివాస్ రెడ్డి, బరిగేల ఉపేందర్, భూక్యా రవి నాయక్,లక్ష్మి, నిర్మల రెడ్డి, రాసమళ్ళ నాగేశ్వరావు,తమ్మిశెట్టి వెంకటపతి, రెవెన్యూ అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.....













# లాభసాటి ప్రత్యామ్నాయ పంటల దిశగా రైతుల దృష్టి మరల్చాలి

**ఖమ్మం,నవభూమి బ్యూరో, అక్టోబర్ 30:** జిల్లాలో లాభసాటి ప్రత్యామ్నాయ పంటల దిశగా రైతుల దృష్టి మరల్చాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణంపై వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రత్యామ్నాయ పంట సాగులను ప్రోత్సహించేందుకు తీసుకుంటున్న చర్యలు జిల్లాలో విస్తృతం చేయాలని అన్నారు. ఆయిల్ పామ్ పంటల సాగు వల్ల కలిగే లాభాలు రైతులకు పూర్తిగా వివరించాలని కలెక్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులకు సూచించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో ఆహార ధాన్యాలలో స్వయం వృద్ధి సాధించేందుకు వ్యవసాయాన్ని ప్రోత్సహించామని, హరిత విప్లవం ద్వారా ఎకరానికి పండే పంట దిగుబడి 3 రెట్లు పెరిగి ఆహార స్వావలంబన సాధించామని అన్నారు. మన దేశ జనాభా లో అధికంగా వ్యవసాయంపై ప్రజలు ఆధారపడినప్పటికి జిడిపి లో వ్యవసాయ వాటా కేవలం 16 శాతం మాత్రమే ఉందని అన్నారు. వ్యవసాయం ద్వారా అధిక లాభాలు రైతులకు వచ్చేలా చేసేందుకు మన ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయాన్ని లాభ సాటిగా చేయడం ద్వారా సమాజంలో అంతరాలను తగ్గించవచ్చని, గ్రామీణ ప్రాంతాలలో మనం విప్లవం సాధించేందుకు మన దగ్గర ఉన్న జ్ఞానాన్ని క్షేత్ర స్థాయికి తీసుకొని వెళ్ళాలని అన్నారు. వరి పంట సాగు విస్తీర్ణం తగ్గించాలని, దీనికి ప్రత్యామ్నాయంగా కూరగాయలు, పండ్లు, ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంచాలని అన్నారు. ఆయిల్ పామ్ పంటల సాగుకు మన భూములు అనుకూలంగా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. పామాయిల్ పంటకు కూలీల అవసరం లేదని, పురుగుల మందు బాధ ఉండదని, కోతుల, జంతువుల బెడద ఉండదని, అధిక లాభాలు ఉంటాయని అన్నారు.

# వాహనదారులకు పొంచి ఉన్న ప్రమాదం

**తెగిపోయిన రోడ్లను రిపేరు చేయరా?**

**నెలలు దాటిన జరగని పనులు**

**రాత్రి వేళలో వాహనదారులకు ఇక్కట్లు, పొంచి ఉన్న ప్రమాదం**

**అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలి**

**బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు డిఎస్ వెంకన్న నాయక్ డిమాండ్**



**కురవి అక్టోబర్ 30 నవభూమి:** గత నెల రోజుల క్రితం కురిసిన అకాల వర్షానికి కురవి ముత్యాలమ్మ కుంట ఆయకట్టున ఉన్న రోడ్లన్నీ తెగిపోయాయని వాటిని మరమ్మత్తుకు నేటికీ నోచుకోవట్లేదని బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు డిఎస్ వెంకన్న విమర్శించారు. వాహనదారులకు రాత్రి వేళల్లో ప్రయాణించే వారికి ప్రమాదకరంగా మారిందని తక్షణమే అధికారులు స్పందించి తెగిపోయిన రోడ్లన్నీ మరమ్మతులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే బాధితులు తీవ్రంగా గాయపడే అవకాశం ఉందని తక్షణమే అధికారులు రోడ్ల మరమ్మత్తు చేపట్టాలని కోరారు.

# నూతన కమిషనర్‌కు ఆహ్వానం పలికిన సీఐటీయూ నాయకులు



**రామకృష్ణాపూర్ అక్టోబరు 30 నవభూమి:** క్యాతనపల్లి మున్సిపాలిటీ కమిషనర్ గా విచ్చేసిన గద్దె రాజు కు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు)నాయకుల ఆధ్వర్యంలో బుధవారం సన్మానం చేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు, కార్మికులకు నిరంతరంగా సేవలు అందించాలని, ప్రతి వార్డులో డ్రైనేజీ సమస్యలు, పారిశుధ్య, రోడ్ల నిర్మాణాలు పర్యవేక్షణలో జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మందమర్రి బ్రాంచ్ సీఐటీయూ అధ్యక్షులు ఎస్ వెంకట స్వామి,కార్యదర్శి అల్లి రాజేందర్, ఉపాధ్యక్షులు వి.ఐలయ్య,వర్కింగ్ కమిటీ మెంబర్ జె వెంకటేష్,అలవాల సంజీవ్, లింగాల రమేష్ పాల్గొన్నారు.

# నూతన కమిషనర్‌ను కలిసిన ధర్మ సమాజ్ పార్టీ నాయకులు

**రామకృష్ణాపూర్ అక్టోబరు 30 నవభూమి:** క్యాతనపల్లి నూతన మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు ను ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు నందిపాటి రాజు, కల్లూరి క్రాంతి కుమార్ పాల్గొన్నారు.



# కాలుష్య రహిత సమాజాన్ని ఏర్పాటు చేద్దాం

- నాగార్జున విద్యాలయ 200 మంది విద్యార్థుల ర్యాలీ
- దీపావళికి కాల్చే టపాసులు వలన ఏర్పడే కాలుష్యాన్ని సమాజానికి చాటి చెబుదాం.
- కురవి మండల కేంద్రంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసిన నాగార్జున యజమాన్యం

**కురవి అక్టోబర్ 30 నవభూమి:** దీపావళి పండుగన టపాసులు కాల్చడం వలన ఏర్పడే శబ్ద కాలుష్యంతో పాటు వాయు కాలుష్యం సంభవిస్తుందని కురవి మండల కేంద్రంలో ప్రజలకు విద్యార్థుల ర్యాలీ ద్వారా నాగార్జున విద్యాలయాల యజమాన్యం బుధవారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 200 మంది విద్యార్థులతో మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం ఆ సంస్థ డైరెక్టర్ భూక్య రవికుమార్ దీపావళి రోజున పేల్చే టపాసులతో పర్యావరణ కాలుష్యం అవుతుందని దీనిని నిర్మూలించేందుకు ప్రజలలో అవగాహన తప్పనిసరి అని అన్నారు. టపాసులు పెంచడం వల్ల కెమికల్ పౌడర్ లతో ఏర్పడిన వాయువు కాలుష్యం అవుతుందని అంతటితో కాకుండా శబ్ద కాలుష్యంతో పక్షి మూగజీవాలు అంతరించిపోయే అవకాశం ఉందని అన్నారు. అనంతరం విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్-భూక్య రవి,-కవిత

పాఠశాల ఉపాధ్యాయుల బృందం ప్రదీప్, విజయ్, నాగమణి, త్రివేణి, రాగిణి, ఫర్జాన, అనూష, స్వరూప, రమ్య ,సునీత, లక్ష్మి రాజేశ్వరి, సంధ్యారాణి, పారిజాతం, మానస, ఈశ్వర్, శృతి, మహేష్ ,కవిత ,రెడ్డి, చైతన్య, వెంకటేష్, జ్యోతి, అంజు, అక్ష శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.













# కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్.. ఒకే వార్డుకు చైర్మనా

- బిజెపి నేత గుర్రాల రాంభూపాల్ రెడ్డి ఎద్దేవా
- కల్వకుర్తి ప్రజలను దోమల బారి నుండి కాపాడండి
- సీసీ రోడ్డులను రద్దీ ప్రదేశాల్లో వేయాలి చిన్న చిన్న సందులలో కాదులి
- కల్వకుర్తిలో చికెన్ గున్యా మలేరియా వ్యాధులు తీవ్రంగా విజృంభిస్తున్నాయిలి
- పేద ప్రజలు ఆసుపత్రి పాలవుతున్నారు,లక్షల్లో వైద్య ఖర్చులు
- ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్న పేద ప్రజలు: బిజెపి నేత గుర్రాల రాంభూపాల్ రెడ్డి

**కల్వకుర్తి, నవభూమి (ప్రతినిధి):-** కల్వకుర్తి పట్టణ మున్సిపల్ చైర్మన్ కల్వకుర్తి పట్టణం మొత్తానికి చైర్మన్ అన్న సంగతి గుర్తుపెట్టుకోండి,కేవలం మీ సంజాపూర్ వార్డును మాత్రమే బాగా పట్టించుకుంటున్నారు, మంచి సంగతే కానీ మిగతా వార్డులను కూడా అదే విధంగా పట్టించు కోగలరు ఎక్కడ చెత్త అక్కడే నిలిచిపోయింది అని బిజెపి నేత రాంభూపాల్ రెడ్డి తెలిపారు. ఎక్కడి గుంతలు అక్కడే ఉండిపోయాయి,దోమల వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. చికెన్ గున్యా, మలేరియా లాంటి రోగాలు కల్వకుర్తి పట్టణంలో తీవ్రంగా విజృంభిస్తున్నాయ్,ప్రజలు ఆస్పత్రిల పాలు అవుతున్నారు,లక్షలలో వైద్యానికి ఖర్చు చేసుకొని ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారు. ఫాగ్ మిషిన్లు మూలకు పడేశారు, వాటికి మరమ్మత్తులు చేసి అదనంగా మరి కొన్ని ఫాగ్ మిషన్లను తెప్పించి వీధుల గుండా తిప్పాలని, ప్రజలను దోమలభారీ



నుండి కాపాడాలని,అలాగే చెత్త బండ్లు మూడు నాలుగు రోజులకు ఒకసారి వస్తున్నాయి, రోజు విడిచి రోజు రావడం లేదు, చెత్త బండ్లు మరికొన్ని తెప్పించి ప్రజలకు అందుబాటులో ఉంచాలని కొత్తగా వచ్చిన కమిషనర్, చైర్మన్ ను బిజెపి నేత గుర్రాల రాంభూపాల్ రెడ్డి కోరారు. కల్వకుర్తి పట్టణ మొత్తం కలియతిరిగి సమస్యలను గుర్తించాల్సిందిగా కోరారు. కల్వకుర్తి పట్టణంలో అభివృద్ధిలో భాగంగా సీసీ రోడ్లను వేస్తున్నారు రద్దీగా ఉన్న ప్రధాన రహదారులను వదిలేసి,చిన్న చిన్న సందులలో రోడ్డు వేస్తున్నారు. ఎవరికోసం ఆ రోడ్డులను వేస్తున్నారు...?ఎవరి అనుచరుల లబ్ధికోసం వేస్తున్నారు .?ఎవరిని మెప్పించడానికి వేస్తున్నారు..? కల్వకుర్తి పట్టణంలోని ప్రధానమైన బ్రిలియంట్ స్కూల్ శ్రీ చైతన్య స్కూల్, శిశు మందిర్ స్కూల్, అంబేద్కర్ పారామెడికల్ కాలేజ్ స్కూల్ జంక్షన్ అయినటువంటి లింకు రోడ్డులలో నిత్యం వేలాది మంది విద్యార్థులు మరియు వందలాది వాహనాలు తిరుగుతుంటాయి,రోడ్లన్నీ కూడా గుంతల మయంగా మారిపోయాయి, గతంలో మేము బిజెపి పార్టీ తరఫున ఆ గుంతలలో నిలిచిన రోడ్లలో వరి నాట్లు అనేక కార్యక్రమాలు కూడా చేసాము అయినా కూడా మీనుంచి ఎలాంటి స్పందన లేదు. ఇప్పటికైనా మీరు వెంటనే స్పందించి ఆరోడ్లు వేయవలసిందిగా కోరుతున్నాం. కాంగ్రెస్,టిఆర్ఎస్ పార్టీల నాయకుల మధ్య జరుగుతున్న ఆధిపత్య పోరు వల్ల ప్రజలు నలిగిపోతున్నారు. ప్రజాధనం వృధా అవుతుంది. కాబట్టి మీరు కేవలం మీ వార్డుని మాత్రమే చూసుకోకుండా అన్ని వార్డులను కూడా అభివృద్ధి చేయాలని,కాంగ్రెస్,టిఆర్ఎస్ పార్టీల ఆధిపత్య పోరు ఇకనైనా ముగించాలని లేనిపక్షంలో కల్వకుర్తి పట్టణ ప్రజలను చైతన్య పరిచి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని భారతీయ జనతా పార్టీ కల్వకుర్తి పట్టణ శాఖ ఆధ్వర్యంలో హెచ్చరిస్తున్నామని బిజెపి నేత గుర్రాల రాంభూపాల్ రెడ్డి తెలిపారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంబించిన పుల్కల్ తహసీల్దార్



**సంగారెడ్డి నవభూమి:** పుల్కల్ మండలంలోని ఇసోజీపేట, ముదిమాణిక్యం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో బుధవారం నాడు వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన పుల్కల్ మండల్ తాసిల్దార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుర్గారెడ్డి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో తమ ధాన్యం గిట్టుబాటు ధరలకు మ్ముకోవాలని అన్నారు. ప్రైవేటు దళారుల వద్ద తమ ధాన్యం అమ్ముకోవద్దని సూచించారు . కార్యక్రమంలో మండల నాయకులు రామచంద్ర రెడ్డి, నాయకుని గోవర్ధన్, చెర్ల దశరత్ రెడ్డి, బొంతు రెడ్డిగారి నారాయణరెడ్డి, రామచంద్ర రెడ్డి, మున్నూరు మాణిక్యం, గొల్ల నరసింహులు, ఠాకూర్ కృష్ణారెడ్డి. చింతలపల్లి భూమయ్య , టి. యాదయ్య , రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పడి కాడెద్దులు మృతి

**మృతి చెందిన రెండు కాడెద్దులు.**

**జుజురు తండాలో ఘటన.**

**లబో....దిబో...మంటున్న బాధిత రైతులు.**



**కురవి అక్టోబర్ 30 నవభూమి:** పిడుగుపాటుకు కాడేద్దులు మృతి చెందిన ఘటన మండలంలోని జుజూరు తాండలో సంబంధించింది. రైతు ధరావత్ హేమ సుందర్ తెలిపిన వివరాల మేరకు వ్యవసాయ పనులలో భాగంగా తీవ్ర వర్షం భావంతో ఇంటికి వస్తున్న క్రమంలో అకస్మాత్తుగా పిడుగు పడి మృతి చెందినట్లు తెలిపారు. ఈ ఘటనతో బాధిత రైతు కుటుంబం లబోదిబోమంటున్నారు.. రెండు లక్షల రూపాయల నష్టం వాటిల్లిందని తమకు ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నారు.

## మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

**చీకట్లు పారదోలి నూతన జీవితాల్లో వెలుగులు నిండాలి, కురవి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం**



**కురవి అక్టోబర్ 30 నవభూమి:** చీకట్లను పారద్రోలి నూతన జీవితాల్లో వెలుగులు నిండాలని కురవి శిరల్ మండల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ కురవి మండల అధ్యక్షుడు అంబటి వీరభద్రం దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గంలో రాచరికపు పాలనను పారద్రోలి నూతన ఉత్తేజాన్ని నింపిన కాంగ్రెస్ శ్రేణులను ప్రత్యేకంగా అభినందించారు. డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పాలన ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ ద్వారా పాలన అద్భుతంగా ఉందని ప్రజలలో చీకట్లను పారద్రోలి నూతన జీవితాలు వెలుగులు నింపేలా పాలన సాగుతుందని నియంతృత్వ చీకట్లను తరిమి ప్రజాస్వామ్య వెలుగులు ఊహించిన ప్రజలకు వీరభద్రం కృతజ్ఞతలు తెలిపారు.

## సంక్షేమ హాస్టల్ విద్యార్థుల

## మెస్ కాస్మోటిక్ చార్జీల పెంపు విద్యార్థుల పోరాట ఫలితమే

- కెవిపిఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా దఫా దఫాలుగా పోరాటం.
- కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్



**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కేవిపిఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా దఫా దఫాలుగా కెవిపిఎస్ నిర్వహించిన పోరాట ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్ విద్యార్థుల మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచిందని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అతిమేల మానిక్ అన్నారు .

మండల ఆఫీసుల ముందు ధర్నాలు కలెక్టరేట్ ముట్టడి సంక్షేమ భవన్ ముట్టడి వంటి ఆందోళన పోరాటాల ఫలితంగా




ప్రభుత్వం మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచింది.. రాష్ట్ర ప్రభుత్వం మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంపు పట్ల కెవిపిఎస్ హర్షం వ్యక్తం చేస్తుంది.. మెస్ చార్జీలు 3వ తరగతి నుంచి 7వ తరగతి విద్యార్థులకు 950/- నుండి1330/- వరకు, 8వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు 1100/- నుండి 1540/- వరకు, కాలేజీ హాస్టల్ విద్యార్థులకు 1500/- నుండి 2100/- వరకు పెంచిందని అన్నారు సంక్షేమ హాస్టల్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని సొంతభవనాలు నిర్మించాలని కెవిపిఎస్ డిమాండ్ చేస్తుంది

## డిక్కీ ఎస్బిఐ ఆధ్వర్యంలో 20 మంది

## నిరుద్యోగ యువకులకు విద్యుత్ వాహనాల పంపిణీ

- యువకులు స్వయం ఉపాధితో ఎదగాలి.
- డిక్కీ తెలంగాణ చాప్టర్ ప్రెసిడెంట్ దాసరి అరుణ, డిక్కీ రాష్ట్ర కోఆర్డినేటర్ నారాయణ.

**సంగారెడ్డి బ్యూరో నవభూమి :** సంగారెడ్డి జిల్లాకు చెందిన పండుగా భానుతేజ కు విద్యుత్ వాహనం అందజేసిన డిక్కీ ఎస్బిఐ ప్రతినిధులు దలిత ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (డిక్కి), స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బిఐ) తో కలిసి ఉపాధి సృష్టి దిశగా కీలకమైన చర్యలను చేపట్టింది. సోమవారం, హైదరాబాద్ మరియు పరిసర ప్రాంతాల్లోని నిరుద్యోగ ఎస్సీ మరియు ఎస్టీ యువతకు 20 విద్యుత్ వాహనాలను డిక్కీ అందజేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్బిఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ కుమార్ రోహిత్ డీజీఎం ఏవో సైబరాబాద్. ఈ కార్యక్రమం విజయవంతమని అన్నారు. డిక్కీ తెలంగాణ చాప్టర్ ప్రెసిడెంట్ దాసరి అరుణ, ఆమె బృందం, 20 మంది నిరుద్యోగ యువతకు 20 విద్యుత్ వాహనాలను అందజేసిన విషయం ప్రస్తావించి, ఇందులో 8 మంది మహిళలు ఉండటం మహిళా సాధికారతకు నిదర్శనమని చెప్పారు. సమావేశంలో దాసరి అరుణ, రాష్ట్ర కోఆర్డినేటర్ దాసరి నారాయణ మాట్లాడుతూ ఓహెచ్ఎమ్ కార్ కంపెనీతో ఐదేళ్ల ఒప్పందం ఉన్నట్లు తెలిపారు. మహిళా లబ్ధిదారులను ప్రాధాన్యతను కలిగిన క్రమంలో ఎంపిక చేసి, 100 వాహనాలను పంచాలని ప్రణాళికలు ఉన్నట్లు తెలిపారు. ప్రథమ దశలో 20 వాహనాలను ఎస్సీ/ఎస్టీ వర్గాలకు విజయవంతంగా పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో... ప్రముఖులు డి.రమేష్ రెడ్డి ఓహెచ్ఎమ్ బిజినెస్ హెడ్ (ఓహెచ్ఎమ్ కంపెనీ ప్రతినిధి), ఎస్బిఐ ప్రతినిధులు కుమార్ రోహిత్ (డిజిఎం), వి. వెంకట




నారాయణ (ఏజిఎం),వి. సోమశేఖర్ (ఏజిఎం సైబరాబాద్), ఎ. ప్రవీణ్ కుమార్ (సిఎం క్రెడిట్), ఎ. అజయ్ రామ్ ప్రకాష్ (సిఎం సాంక్షన్ ఆఫీసర్), కె. చంద్రశేఖర్ (నందగిరి హిల్స్ బ్రాంచ్ మేనేజర్), మరియు టి. వెంకట అభిషేక్ (డెస్క్ ఆఫీసర్ క్రెడిట్) (నందగిరి హిల్స్ బ్రాంచ్ నుండి మొత్తం ప్రక్రియను పర్యవేక్షించారు). డిక్కీ ప్రతినిధులు.. మాదారం సుదర్శన్,శేషగిరి హరిబాబు, పిట్ల బాలరాజు (రాష్ట్ర కాంట్రాక్టర్స్ హెడ్), అరుణ్ మీసాల (నెక్స్ట్ జెన్ కన్వీనర్), నర్ర ఆర్తి, సంపూర్ణ, ఇంద్రకాంత్ (రాష్ట్ర కాంటాక్ట్ వెర్టికల్ ఇన్‌ఛార్జ్), రవి నాయక్,భాను తేజ మరియు లబ్ధిదారులు. సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం రాంసాన్ పల్లికి చెందిన పండుగా భాను తేజ విద్యుత్ వాహనాన్ని డిక్కి ఎస్బిఐ ప్రతినిధులు అందజేశారు..

## రైతులు పండించిన అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు ఇవ్వాలి

- ఏఐపీకేఎస్ రాష్ట్ర నాయకుడు కమ్మ కోమటి నాగేశ్వరరావు



**తిరుమలాయపాలెం నవభూమి అక్టోబర్ 30** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలు కావస్తున్న ఇంతవరకు రైతులకు ఇచ్చిన హామీలు అమలు కావట్లేదని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద అనుబంధ అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం ఏఐపీకేఎస్ రాష్ట్ర నాయకుడు కమ్మ కోమటి నాగేశ్వరరావు అన్నారు.

ఈరోజు తిరుమలాయపాలెం మండల కమిటీ ఆధ్వర్యంలో డిప్యూటీ తాసిల్దార్ నరసింహారావు గారికి రైతన్న సమస్యలపై వినతిపత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ విడిచినటువంటి వినతి పత్రాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తారని డిప్యూటీ తాసిల్దారు నరసరావు హామీ ఇచ్చారు.

కమ్మ కోమటి నాగేశ్వరావు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి షరతులు లేకుండా 2 లక్షలు రుణమాఫీ వెంటనే అమలు చేయాలని. ఖరీఫ్ -రబ్బి సీజన్లను కలిపి 15000 రూపాయలు రైతులకు ఖాతాలు వేయాలని. 58 సంవత్సరాలు దాటిన రైతులకు నెలకు పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని. ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని ఈరోజు తిరుమలాయపాలెం డిప్యూటీ తాసిల్దార్ కి పై డిమాండ్ అమలు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం పాలేరు డివిజన్ అధ్యక్షుడు బానోత్ శంకర్. మండల కార్యదర్శి పులుగుజు వెంకటస్వామి. మండల కార్యదర్శి రాయిండ్ల చిరంజీవి. రాయల రాములు తదితరులు.

## పదోన్నతి పొందిన అధికారికి సన్మానించిన మున్సిపల్ చైర్మన్



**కల్వకుర్తి, అక్టోబర్ 30,(నవభూమిన్యూస్ కల్వకుర్తి ప్రతినిధి):-** కల్వకుర్తి ప్రాంతంలో పంచాయతీరాజ్ శాఖ ఏఈ,డిఈ గా విధులు నిర్వహించి అందరి మన్ననలు పొందిన దుర్గాప్రసాద్ ఈఈ గా పదోన్నతి పొంది కామారెడ్డి కి బదిలీపై వెళుతున్న సందర్భంగా వారిని సన్మానించిన మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం,ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ తలసాని జనార్ధన్ రెడ్డి,కుడుముల రవీందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు వీరెడ్డి పర్వత్ రెడ్డి,పాండురంగా రెడ్డి,బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఐటి సర్వ్ సినర్జీ సమ్మిట్‌లో తెలంగాణ రాష్ట్రంతరపున పాల్గొన్నటాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి





**కల్వకుర్తి, అక్టోబర్ 30,(నవభూమి న్యూస్ ప్రతినిధి):-** తెలంగాణలో పెట్టుబడుల అవకాశాలను పరిశీలించాల్సిందిగా టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో తెలంగాణ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ లక్ష్యాల సాధన,స్మార్ట్ గవర్నెన్స్ కోసం తెలంగాణ ప్రభుత్వం రూపొందిస్తున్న ప్రణాళికల అమలు,ఎఐ ఇన్నొవేషన్ కేంద్రంగా ఫ్యూచర్ సిటీ ను మార్చాలన్న తెలంగాణ ప్రజా ప్రభుత్వ ఆశయం,తెలంగాణ రాష్ట్రంలో పబ్లిక్ సర్వీసెస్ డెలివరీ సిస్టమ్, డిజిటల్ గవర్నెన్స్ మెరుగుదల,ఈ-గవర్నెన్స్ కార్యకమాలు,స్కిల్ డెవలప్మెంట్,యంగ్ ఇండియా స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ లక్ష్యాలు గురించి వివిధ కంపెనీల ప్రతినిధులతో చర్చించి,వారి నిబద్ధత,శ్రద్ధ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాల సాధనకు ఉపయోగపడుతుందని,తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడుల అవకాశాలను పరిశీలించాలని కోరారు.

## విద్యుత్ చార్జీల పెంపును ఆపగలిగాం: మాజీ ఎంపీ నామ

**ఖమ్మం, నవభూమి అక్టోబర్ 30:** విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనను విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్సీ) తిరస్కరించినందుకు గాను, రాష్ట్ర ప్రజలపై రూ. 18,500 కోట్ల భారం పడకుండా ఆపినందుకు విజయ సూచికగా రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాలు మరియు నియోజకవర్గాల్లో సంబరాలు జరపాలని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా సంబురాలు విజయవంతమైన నేపథ్యంలో, బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యుత్ చార్జీల పెంపును ఈఆర్సి తిరస్కరించడంలో బిఆర్ఎస్ కీలకపాత్ర పోషించిందని నామ పేర్కొన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు బిఆర్ఎస్ నాయకులు విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదనలను తిరస్కరించాలంటూ విద్యుత్ నియంత్రణ మండలిని కలిసి విజ్ఞప్తి చేయడంతోనే రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై మోపే 18,500 కోట్ల రూపాయల విద్యుత్ భారాన్ని ఈఆర్సి తిరస్కరించిందని తెలిపారు.

## పత్తి పంటకు మద్దతు ధర కల్పించాలి

### సిసిఐ కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలి..కౌలు రైతులను ఆదుకోవాలి: సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు.



**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సంగారెడ్డి జిల్లాలో సిపిఎం నేతలు రైతుల వద్దకు వెళ్ళి పంటలను పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కౌలు రైతులను ఆదుకోవాలని కోరారు. జిల్లాలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేసి, పంటకు మద్దతు ధర కల్పించాలని సీపీఐ(ఎం) కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు యాదవ రెడ్డి, ప్రవీణ్, రైతులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి మండల పరిషత్ సమావేశ మందిరంలో అధికారులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం





**కల్వకుర్తి అక్టోబర్ 30,(నవభూమి న్యూస్ కల్వకుర్తి ప్రతినిధి):-** కల్వకుర్తి మండలం ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం రోజు సామాజిక ఆర్థిక విద్య, ఉపాధి, రాజకీయ కుల గణన సంబంధించిన సూపర్వైజర్లకు, ఇందు మూరేటర్లకు ఉదయం 11 గంటలకు మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరం లో ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎంపీడీవో వెంకట్ రాములు,ఆర్డీవో శ్రీను అధికారులకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి,రెవిన్యూ డివిజన్ అధికారి ఎస్ శ్రీను,మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్ వెంకట రాములు,మండల పంచాయతీ అధికారి సునీత,ఏపీవో రాజు, ఏపిఎం శ్రీను ఎంఈఓ శంకర్,మండల పంచాయతీ ఇంజనీర్ షేక్ షబీర్ హుస్సేన్, ఆర్డబ్ల్యూఎస్ పంచాయతీ ఇంజనీర్ ఆకాష్,మరియు పంచాయతీ కార్యదర్శులు, వివిధ గ్రామాల నుంచి వచ్చినటువంటి ఇనుమురేటర్లు,ఈ సమావేశంలో పాల్గొనడం జరిగింది.

## రెజొనెన్స్ శ్రీనగర్‌లో దీపావళి వేడుకలు

**ఖమ్మం, నవభూమి అక్టోబర్ 30:** స్థానిక శ్రీనగర్ కాలనీలోని రెజొనెన్స్ స్కూల్లో దీపావళి వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు రకరకాల ఆకారాలలో దీపాలను వెలిగించి కండ్లు మిరుమిట్లు గొలిపే విధంగా రంగు రంగుల కాంతివంతమైన కాకరవత్తులనువెలిగించిఒక రోజు ముందుగానే దీపావళికి స్వాగతం పలికారు

## జిల్లా పోలీసుల ఎదుట ఇద్దరు ఏరియా కమిటీ సభ్యుల లొంగుబాటు




**కొత్తగూడెం అక్టోబర్ 30 నవభూమి ప్రతినిధి:** చత్తీస్గడ్ రాష్ట్రం సుకుమా జిల్లాకు చెందిన ఇద్దరు మావోయిస్టు ఏరియా కమిటీ సభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు ఎదుట బుధవారం లొంగిపోయారు. దీనికి సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు విలేఖర్లకు వెల్లడించారు. సోది కొజ్జా అలియాస్ చిలక మడవి సోమేడి అలియాస్ రమ్య, ఏరియా కమిటీ సభ్యురాలయిన మడవి సోమిడి అలియాస్ రమ్య 2019లో చర్ల మిలిషియా కమాండర్ అయిన సోడి జోగయ్య (లేటు) ఆధ్వర్యంలో నిషేధిత మావోయిస్టు పార్టీలో చేరింది. 2021లో మణుగూరు ఎల్ జి ఎస్ కు ఈమెను బదిలీ చేశారు. అనంతరం 2024 మే నెలలో ఏరియా కమిటీ మెంబర్ గా ప్రమోషన్ పొంది మణుగూరు ఏరియా ఎల్ జి ఎస్ కు కమాండర్ గా ఇప్పటివరకు పని చేసింది. ఈ ఇద్దరు మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ దళ సభ్యులుగా చేరి ఏరియా కమిటీ సభ్యులుగా ప్రమోషన్ పొంది,ఇప్పటివరకు ఒకరు చర్ల ఎల్ వో ఎస్ కమాండర్ గా, మరోకరు మణుగూరు ఏరియా ఎల్ వో ఎస్ కమాండర్ గా పనిచేశారు. వీరి ఒక్కొక్కరిపై నాలుగు లక్షల రివార్డు ఉంది. జిల్లా పోలీసులు ఏర్పాటుచేసిన "ఆపరేషన్ చేయూత" కార్యక్రమం మంచి సత్ఫలితాలనిస్తుందని ఎస్పీ తెలిపారు. సమావేశం లో అదనపు ఎస్పీ ఆపరేషన్స్ సాయి మనోహర్, సీఐ అశోక్ పాల్గొన్నారు

## ఎర్రగుంటలో నిర్మించిన మిషనరీ బాప్టిస్ట్ చర్చి ప్రారంభ వేడుకల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల



**పాల్వంచ అక్టోబర్ 30 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రగుంటలో నూతనంగా నిర్మించిన మిషనరీ బాప్టిస్ట్ చర్చ్ ను మంగళవారం ప్రారంభించారు. ఎర్రగుంట గ్రామస్తులు, అమెరికా సంస్థల సహకారంతో నిర్మించిన చర్చ్ ప్రారంభ వేడుకల్లో డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల మతాలకన్నా మానవత్వం మిన్న అన్నారు. ప్రతి ఒక్కరూ సాటి మనిషికి సహాయపడాలని అన్నారు. చర్చ్ ఫాదర్ జి క్రిష్టఫర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అమెరికా సంస్థ ఎయింట్స్ గాడ్ గుడ్ మినిస్ట్రీస్ సంస్థకు చెందిన పాస్ డాని టెన్సనీర్ ప్రముఖ ఉపన్యాసకులుగా వ్యవహరించారు.

**కొత్వాలను సన్మానించిన నిర్వాహకులు**

ఈ సందర్భంగా నూతన చర్చ్ నిర్వాహకులు కొత్వాల ను శాలువా బొకే లతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఎన్ నరసింహారావు, ఎస్ కమలాకర్, బి శ్యాం, ఎస్ ఎర్రయ్య, డి మాణిక్యరావు, కె సీతారాములు, కాంగ్రెస్ నాయకులు సాధం రామ కృష్ణ, వై వెంకటేశ్వర్లు, చింతా నాగరాజు, మాలోత్ కోఠి నాయక్, వాసుమల్ల సుందర్ రావు, రాములు నాయక్, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.



**ఖమ్మం ఆర్డీవో గా పదవీ బాధ్యతలు చేపట్టిన జి.నర్సింహారావు, బుధవారం మర్యాదపూర్వకంగా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ని కలిసి పూలమొక్క అందించారు.**